వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి

పెద్దపల్లి, జూన్26: వన మహోత్సవం (హరిత హారం) కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అన్నారు. వన మహో త్సవం కార్యక్రమం పై సమీకృత కలెక్టరే ట్‌లో బుధవారం సంబంధిత అధికారుల తో సమావేశమై మాట్లాడారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాకు కేటాయించి వన మహోత్సవ టార్గెట్‌ను పూర్తి చేయాలన్నా రు. జడ్పీ సీఈవో నరేందర్, డీఆర్డీవో రవీం దర్, డీఎఫ్‌వో శివయ్య, డీఏవో దోమ ఆది రెడ్డి, డిపీవో ఆశాలత, మున్సిపల్ కమిష నర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

డివిజనల్ అకౌంట్స్ అధికారి పరీక్షల నిర్వహణ

జూన్ 30 నుంచి జూలై 4 వరకు డివిజ నల్ అకౌంట్స్ అధికారి పరీక్షలు నిర్వహిం చనున్నట్లు అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించనున్న డివిజనల్ అకౌంట్స్ అధి కారి పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్య ర్థులకు కంప్యూటర్ బేస్‌డ్ రిక్రూట్మెంట్ టెస్ట్ విధానం ద్వారా పరీక్షలు నిర్వహించనున్న ట్లు వివరించారు. ప్రతి రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్స్‌లలో పరీక్షలు ఉంటాయన్నారు. అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన సూచ నలు పాటిస్తూ డివిజనల్ అకౌంట్స్ అధికారి పరీక్షలకు హాజరుకావాలన్నారు.

సివిల్ పనుల పరిశీలన

రామగిరి, జూన్ 26: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ డివిజన్‌లో సివిల్ పనులను బుధ వారం సివిల్ ఏజీఎం పల్లెర్ల నాగేశ్వరరావు పరిశీలించారు. డివిజన్‌లో జరుగుతున్న సివిల్ పనుల గురించి అడిగి తెలుసుకు న్నారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డీజీఎం పీవీఎన్ పద్మరాజ్, డీవైఎస్ఈ రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, ఈఈ సాయినాథ్, ఏఈ శ్రీనివాస్, వీపీఆర్ కాంట్రాక్టర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పెద్దపల్లి కమాన్: జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ హేమంత్‌కుమార్

మంథని : ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

'మత్తు'కు దూరంగా ఉండాలి

ఫర్టిలైజర్ సిటీ : ర్యాలీని ప్రారంభిస్తున్న రామగుండం సీపీ శ్రీనివాస్

పెద్దపల్లి కమాన్, జూన్ 26 : యువత, విద్యార్థులు మత్తుకు దూరంగా ఉండాలని పెద్దపల్లి ప్రిన్సిపాల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ డీ హేమంత్ కుమార్ అన్నారు. డ్రగ్స్‌తో కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వి నియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి సమీకృత కలెక్టరేట్ వరకు నిర్వ హించిన ర్యాలీలో అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టా లను తెలియజేస్తూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కూనారం రోడ్డు వద్ద అధికారులు మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం విద్యా ర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాస్, ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ కృష్ణ, జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్, డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్‌కుమార్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఆర్ మహిపాల్ రెడ్డి, డీవైఎస్‌వో ఏ సురేశ్, జిల్లా న్యాయ సేవాధికార, పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, జూన్26: కాల్వశ్రీరాంపూర్‌లో విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ప్రమాణం చేయించారు. కూనారం ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఓంకార్ యాదవ్, హెచ్ఈవో ఆరెల్లి లక్ష్మణ్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

ఓదెల, జూన్ 26: పొత్కపల్లి పోలీసుల ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన ర్యాలీనిర్వహించారు. ఓదెల మోడల్ స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఐ అశోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జావేద్, పోలీస్ సిబ్బంది శ్రీనాథ్, రామకృష్ణ, రాజు, అశోక్, రాజేందర్ పాల్గొన్నారు.

జీవితాలను నాశనం చేసుకోవద్దు..

మంథని, జూన్ 26: యువత, విద్యార్థులు మత్తుతో జీవితాలను నాశనం చేసుకోవద్దని మంథని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ డేను పురస్కరించుకొని పట్టణంలో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటకృష్ణ, పోలీస్ సిబ్బంది విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలన్నారు. అనంతరం డ్రగ్స్‌పై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కమాన్‌పూర్, జూన్ 26: మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యకమంలో ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్తారం, జూన్ 26: ఎస్సై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వినియోగంతో కలిసగే దుష్పరిమాణాలపై యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఇక్కడ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యం: సీపీ శ్రీనివాస్

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 26: డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యమని రామ గుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖని లోని మున్సిపల్ టీ జంక్షన్ నుంచి గాంధీ చౌరస్తా వరకు వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని సీపీ ప్రారంభించా రు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ గోదా వరిఖని ఏసీపీ ఎం రమేశ్, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, సీఐలు ఇంద్ర సేనా రెడ్డి, లింగమూర్తి, అజయ్‌బాబు, ట్రాఫిక్ సీఐ రాజేంద్రప్ర సాద్, ఎస్ఐలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఉన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

పెద్దపల్లి, జూన్26: చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జేఅరుణశ్రీ అన్నారు. అంతర్జా తీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మిషన్ పరివర్తన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ. అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరా

కొత్త ఫీడర్‌ను ప్రారంభిస్తున్న ఎన్‌పీడీసీఎల్ డీఈ తిరుపతి

ధర్మారం,జూన్26: నంది మేడారం,గోపాల్‌రావుపేట గ్రామా లకు ఇక నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందని పెద్దపల్లి ఎన్‌పీ డీసీఎల్ డీఈ దాసరి తిరుపతి తెలిపారు. మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్‌లో ప్రత్యేకంగా బ్రేకర్, ఫీడర్‌ను ఏర్పాటు చేయించామని వెల్లడించారు. ధర్మారం సబ్ స్టేషన్‌లో కొత్తగా ఫీడర్, బ్రేకర్ ఏర్పాటు చేయగా బుధవారం ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఏడీఈ కనకయ్య, ధర్మారం, ఖిలావనపర్తి ట్రాన్స్‌కో ఏఈఈలు ఎండీ ఖాసీం, సురేష్, సబ్ ఇంజినీర్లు సతీశ్, అనిల్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

బుచ్చయ్యపల్లిలో మహిళకు డెంగీ

ధర్మారం,జూన్26: బుచ్చయ్యపల్లిలో ఓ మహిళకు డెంగీ నిర్ధారన కావడంతో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన సత్రం రజితకు జ్వరం రావడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ దవాఖానకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోగా డెంగీ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో అప్రమత్తమైన అధి కారులు గ్రామంలో జ్వరాల నివారణకు చర్యలు చేపట్టారు.నంది మేడారం పీహెచ్‌సీ డాక్టర్ సుస్మిత పర్యవేక్షణలో గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కటికెనపల్లి పల్లె దవాఖాన డాక్టర్ గౌతమ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ మహిళ ఇంటి పరిసరాలతో పాటు గ్రామంలోని అన్ని ఇండ్లలో పైరిత్రం స్ప్రేస్ అనే మందును పిచికారి చేయించారు.రక్షిత నీటి ట్యాంక్‌లో క్లోరిన్ టెస్ట్ చేయించారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో రమేశ్ అధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించి జ్వరాల పరిస్థితి గురించి తెలుసుకున్నారు. సెక్రటరీ సతీశ్,హెల్త్ సూపర్‌వైజర్ జయ, ఏఎ న్‌ఎం స్వరూప, మలేరియా నోడల్ పర్సన్ అట్ల దామోదర్‌రెడ్డి, ఆశ కార్యకర్తలు లక్ష్మి, తార,వనిత,బ్రీడింగ్ పర్సన్ వంశీ ఉన్నారు.

సింగరేణిలో ఎస్సీ, ఎస్టీలకు సివిల్ పనులు

గోదావరిఖని, జూన్ 26: సింగరేణి సంస్థలో 59 జీవో ప్రకారం ఎస్సీ, ఎస్టీ, వడ్డెర, సగర కులాల కాంట్రాక్టర్లకు సివిల్ పనులు కేటాయిస్తున్నట్లు ఆర్జీ-1 జీఎం శ్రీనివాస్ తెలిపారు. సంస్థలో రూ. కోటి వ్యయం వరకు వీరికి జూలై 1 నుంచి సివిల్ పనులను కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. సివిల్ ఇంజినీ ర్ క్లాస్ 3, క్లాస్ 4 కాంట్రాక్టర్లుగా నమోదుతో రూ. 20లక్షల వరకు సివిల్ వర్కు టెండర్ల అర్హత పొందవచ్చన్నారు. అర్హత కలిగిన కాంట్రాక్టర్లు , అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి

జ్యోతినగర్, జూన్ 26: రాజ్యాంగంలో పొందుపరిచిన అంశా లను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని సింగరేణి రెస్క్యూ జీఎం శనగ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఎన్టీపీసీలోని స్మార్ట్ టీం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబే ద్కర్ రాజ్యాంగంలో కల్పించిన స్వేచ్ఛ, సమానత అందరికీ లభిం చేలా పాలకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజ లను కులమతాలుగా విభజించి విద్వేషాన్ని కల్పించడం తప్పు డు పద్ధతిగా పేర్కొన్నారు. అనంతరం ఈ నెలలో పదవీరమణ చేయ్యనున్న జీఎంను వెంకటేశ్వర్లును సభికులు ఘనంగా సన్మా నించారు. ఇక్కడ వివిధ కార్మిక సంఘాల నాయకులు ముక్క సుదర్శన్, మాదాసి రామమూర్తి, కాసర్ల వెంకటస్వామి, పులి మోహన్, డీటీఎఫ్ శ్యామ్, అందుగుల రాజేశం, లక్ష్మణ్, రాజు, అంజయ్య, సంజీవరావు, తదితరులు ఉన్నారు.

కొత్త ఎస్‌డీఎల్ యంత్రాల ప్రారంభం

జ్యోతినగర్, జూన్ 26: జీడీకే 1,3 ఇంక్లైయిన్ గనిలో బుధ వారం ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ఆరు కొత్త ఎస్‌డీఎస్ యంత్రాలను ప్రారంభించారు. దుర్గాదేవి ఆలయం అమ్మవారి సన్నిధిలో జీఎం యంత్రాలకు కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజల అనంతరం గనిలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ రూ. 60లక్షల వ్యయంతో ఆరు యంత్రా లను రూ. 3 కోట్లతో కొనుగోలు చేశామని చెపారు. ఇక్కడ ఎస్ వోటూ జీఎం రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ డీ వెంకటేశ్వర్ రావు, ఏజెంట్ బీ సైదులు, ఏజీఎం పర్సనల్ సీహెచ్ లక్ష్మీనారా యణ, రక్షణ అధికారి బైద్య, ఎస్ఓఎం రమేశ్, పర్సనల్ మేనే జర్ కిరణ్‌బాబు, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచీ సెక్రటరీ ఆరెల్లి పోశం నాయకులు స్వామి, సంయుక్త కార్యదర్శి రంగు శ్రీను, ఏకియా సర్వే అధికారి ప్రభాకర్, ఫిట్ సెక్రటరీ మనాల శ్రీనివాస్, బీ రాజయ్య ఉన్నారు.

డీజిల్ కుంభకోణంపై విచారణ జరిపించండి

కోల్‌సిటీ, జూన్ 26: రామగుండం నగర పాలక సంస్థ పారి శుధ్య విభాగంలో జరుగుతున్న డీజిల్ కుంభకోణంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని 25వ డివిజన్ కార్పొ రేటర్ నగునూరి సుమలత డిమాండ్ చేశారు. ఈమేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి ఫిర్యాదు చేశారు. 25వ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేలా ఆదేశించాలని కోరారు.

ఖని విద్యార్థికి హెచ్‌ఈసీలో ఫస్ట్ ర్యాంకు

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 26: పట్టణంలోని శారదనగర్‌లోని ప్రభు త్వ బాలికల జూనియర్ కళాశాలలో హెచ్‌ఈసీ విభాగంలో ఫస్టియర్ విద్యార్థి కన్నాపురం స్ఫూర్తికి ఇటీల విడుదలైన ఫలితాల్లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించింది. 500మార్కులకు గాను 493 మార్కులు సాధించగా బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ కే అంజయ్య సన్మానించారు. లైబ్రేరియన్ రాచకట్ల విజయ, ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి శంకర్, హెచ్‌ఈసీ విభాగం ఇన్‌చార్జి డాక్టర్ టీ వెంకటప్పయ్య, ఉపాధ్యాయులు రజిత, సుమలత, జుబేదా, భానుబేగం, నరేశ్, సంపత్, నాగేందర్ ఉన్నారు.

అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు

పెద్దపల్లి, జూన్26: మంచిర్యాల -వరంగల్ మధ్య నాలుగు లేన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై వచ్చే అభ్యంతరాలు, దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జాతీయ రహదారి నిర్మాణంలో చెట్లు, బావులు, తదితర ఆస్తులు నష్టపోతున్నామని, పరిహారం చెల్లించాలని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. మంథని ఆర్డీవో హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మంత్రిని సన్మానించిన కోలేటి

గోదావరిఖని, జూన్ 26: ఏపీ మంత్రి టీజీ భరత్‌ను తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ బుధవారం హైదరాబాద్‌లో సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

సుల్తానాబాద్ : షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే విజయరమణారావు, నాయకులు

సుల్తానాబాద్, జూన్ 26: సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి సుమారు రూ. 11 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించను న్నట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. సుల్తానాబాద్ మండల పరి షత్ కార్యాలయ ఆవరణలో రూ. 25 లక్షల తో నూతనంగా నిర్మించిన ఏడు షాపింగ్ షెట్టర్స్ కాంప్లెక్స్‌ను స్థానిక ప్రజా ప్రతినిధు లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి ప్రణాళికకు పాటుపడుతున్నామ ని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, ఎంపీపీ, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, ఎంపీడీవో దివ్యాదర్శన రావు, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, స్థానిక ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, దన్నాయక్ దామోదర్ రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుస్తకాలు, బ్యాగులు పంపిణీ

సుల్తానాబాద్‌రూరల్,జూన్ 26: కదంబా పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామా నికి చెందిన ఎన్ఆర్ఐ ముద్దసాని సుధీర్ రెడ్డి సమకూర్చిన స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణారావు పంపిణీ చేశా రు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధి కారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న పుట్ట మధూకర్

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

మంథని, జూన్ 26: బీఆర్ఎస్ ఎల్ ప్పుడూ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఇంఛార్జి పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండలం దామెరకుంట గ్రామా నికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కనుకుట్ల సమ్మయ్య, మహాముత్తారం మండలం బోర్ల గూడెంకు చెందిన గండ్ర కిషన్‌రావు ప్రమా దంలో మృతి చెందగా, వారి కుటుంబాలకు బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ద్వారా కల్పిం చిన బీమా డబ్బులు రూ. 2లక్షల విలువైన చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను బాధిత కుటుంబాలకు మంథనిలోని రాజగృ హలో పుట్ట మధూకర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లా ల్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మంథని రూరల్, జూన్ 26: మండలం లోని తోటగోపయ్యపల్లి లో ఎరుకల రేఖ ఇటీ వల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసు కునారు. రేఖ చిత్ర పటం మధూకర్ నివాళు లర్పించడంతో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంక ర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్‌లున్నారు.

పారిశుధ్య కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లించాలి

కమాన్‌పూర్, జూన్ 26: పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్నారని వారికి జీతాలు చెల్లింపులు సక్రమంగా లేకపో వడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం వారు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తామని చెప్పి అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ పంచాయతీ పారి శుధ్య కార్మికులకు జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం చూపుతున్నదన్నారు. ప్రజా సమస్యల పరి ష్కారంపై దృష్టి సారించాలని హితవు పలి కారు. ప్రకృతి వైద్యులుగా పేరొందిన పారి శుధ్య కార్మికులకు జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం తగదన్నారు. సమావేశంలో మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ లక్ష్మీమల్లు, నాయకులు రాజ్‌కుమార్, రాంమ్మూర్తి, చొప్పరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుకు పటిష్ట చర్యలు

- ప్రతి రోజూ చెత్త సేకరించాలి
- మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

కోల్‌సిటీ, జూన్ 26: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలనీ, ప్రతి రోజూ చెత్త సేకరించాల ని, జన సంచార ప్రాంతాలలో మహిశా శక్తి క్యాంటీన్ల ఏర్పా టుకు ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఈమేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల అధికా రులతో సమీక్ష జరిపారు. పారిశుధ్య నిర్వహణ, అమృత్, టీయూఎఫ్ఐడీసీ, 14, 15వ ఆర్థిక సంఘం, ఎస్సీ సబ్ ప్లాన్ తదితర నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, భూ ఆక్రమణలపై తీసుకుంటున్న చర్యలు, నగర పాలక సంస్థ ఆదాయ, వ్యయ వివరాలు, నగర పాలక సంస్థ సిబ్బంది సంఖ్య, ఖాళీలు, మెప్మా ద్వారా చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షించారు. చెత్త సేకరణ ప్రతి రోజూ జరగాలని అందుకు అవసరమైన వాహనాలు, సిబ్బందిని సమకూ ర్చుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలనీ, జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, మార్కెట్‌లను శుభ్రం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంను నివారించాల న్నారు. జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో మహిళా సంఘాల ద్వారా మహి ళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, బ్యాంకర్లను సంప్రదించి బ్యాంకు లింకేజి ద్వారా క్యాంటీన్లు త్వరగా ప్రారంభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా కార్పొరేషన్ కార్యాలయంకు రాగా మేయర్ అనిల్‌కు మార్ మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, డిప్యూటీ కమిషనర్ త్రియం బకేశ్వర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, ఎస్ఈ చిన్నారావు, సూపరింటెండెంట్ మనోహర్, వివిధ విభా గాల అధికారులు పాల్గొన్నారు.

జ్యోతినగర్, జూన్ 26: రామగుండం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ ఆదర్శ పాఠ శాల కమిటీల ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పను లను వేగంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశా లల పెయింటింగ్ బృందాలు జిల్లాకు వచ్చేలోటీ అమ్మ దర్శ పాఠశాలల కమిటీల పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రమాణాలు, సామర్థ్యాన్ని పరిశీలించారు. అంత కముందు కలెక్టర్ రామగుండంలోని తబితా ఆశ్రమం, గోదావరిఖనిలోని మనోచైతన్య మానసిక వికలాంగుల వృత్తి శిక్ష ణ కేంద్రాలను సందర్శించి వారి సేవలు అడిగి తెలుసుకున్నారు. ఎంఈవో రాజయ్య, కమిషనర్ శ్రీకాం త్, ఎస్ఈ చిన్నారావు, ఈఈ రామన్, పీఆర్ ఏఈ జావిద్, హెచ్ఎంలు ఏ శారద, వాసవి, ఎస్ రేణుక, సీహెచ్ ఇజ్రాయల్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సనల్స్ జీ రామాదేవి, డీ శాంత, సీహెచ్ రాజేశ్వరి, లక్ష్మి, రాజే శ్వరి, లక్ష్మి ఉన్నారు.

ప్రభుత్వ దవాఖాన సందర్శన

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 26: గోదావరిఖనిలోని ప్రభుత్వ ఏ